నమస్తే తెలంగాణ
వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 16°
రాజన్న సిరిసిల్ల
మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntrajanna.com పేజీలు : 16

జెండావందనం చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్



జయహో.. కొలనూర్

- గ్రామంలో నిత్యం జనగణమన ఆలాపన
- నూతన సంవత్సరం రోజున శ్రీకారం
- ప్రారంభించిన కలెక్టర్ కృష్ణభాస్కర్

16

నూతన సంవత్సరం ప్రారంభం రోజున సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామస్తులు. దేశానికి స్వేచ్ఛావాయువులు అందించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడంతోపాటు జాతీయ భావాన్ని పెంపొందించేలా నిత్యం 'జనగణమన' గీతాలాపన చేయనున్నారు. కలెక్టర్ కృష్ణభాస్కర్ ముువ్వన్నెల పతాకాన్ని ఎగరేసి, సోమవారం ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.

-కోనరావుపేట

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి జిల్లా రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు



ఇల్లంతకుంట : ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

'24గంటలు' సక్సెస్



13

వ్యవసాయానికి 'నిరంతర విద్యుత్ సరఫరా' ఉమ్మడి జిల్లాలో సక్సెస్ అయింది. రాష్ట్ర సర్కారు ఆదేశాల మేరకు గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల నుంచే విద్యుత్ సంస్థ ట్రయల్ రన్ చేయగా, సోమవారం నుంచి అధికారికంగా కరెంట్ ఇస్తున్నది. ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా 24గంటలూ విద్యుత్ అందిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. కేసీఆర్ సార్ తమ బతుకుల్లో వెలుగులు నింపిన దేవుడని కొనియాడుతున్నారు. – రాజన్నసిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ

తొలి వేడుక అదిరే..

- అంబరాన్నంటిన కొత్త సంవత్సర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- క్యాంప్ కార్యాలయాల్లో కేక్ కట్ చేసిన కలెక్టర్, ఎస్పీ

లోపలి పేజీల్లో..



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్, చిత్రంలో జేసీ, డీఆర్వో

జిల్లావ్యాప్తంగా కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజలు నూతనోత్సాహంతో సంబురాల్లో మునిగితేలగా, ఉదయం నుంచే జిల్లాలోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసి కనిపించాయి.

-సిరిసిల్ల, నమస్తే తెలంగాణ

రాజన్న ఆలయానికి 'నూతన' శోభ

- కొత్త సంవత్సరం సందర్భంగా పెరిగిన రద్దీ
- స్వామివారిని దర్శించుకున్న పది వేల మంది భక్తులు
- రూ.8 లక్షల ఆదాయం

16



విద్యార్థులకు 'నూతన' కానుక

- హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, పరుపులు
- రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో పంపిణీ
- జిల్లా యంత్రాంగం నిధుల నుంచి కొనుగోలు
- మంత్రి కేటీఆర్ ఇలాకాలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం
- ప్రారంభించిన కలెక్టర్ కృష్ణభాస్కర్



16

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్, డీఆర్వో

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



అగ్రహారం అంజన్నను దర్శించుకుంటున్న ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ : వేములవాడ మండలం అగ్రహారం అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. సోమవారం ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనబడింది. కొత్త సంవత్సరం సందర్భంగా సిరిసిల్ల, వేములవాడతో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బిజేపీ రాష్ట్ర నాయకులు ఆది శ్రీనివాస్‌తో పాటు తదితరులు అంజన్నను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బంది కల్గకుండ ఆలయ నిర్వహణాధికారి శ్రీనివాస్‌యాదవ్ చర్యలు చేపట్టారు. నాంపెల్లి గుట్టపై భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వామిని దర్శించకున్నారు. అర్చకులతో పాటు భక్తులు, సిబ్బంది ఉన్నారు.

ఎస్‌ఐని సన్మానించిన గౌడ సంఘం

చందుర్తి : మండలంలోని సనుగులలో సోమవారం చందుర్తి ఎస్‌ఐ మల్లేశంను స్థానిక గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో సమావేశమైన నాయకులు ఎస్‌ఐ మల్లేశంను పూల మాల వేసి శాలువతో సత్కరించారు. అనంతరం ఎస్‌ఐ అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జవ్వాజి నాగరాజు, ఏగోలం శ్రీనివాస్, బొల్లిపల్లి మధు, ఏగోలం అంజయ్య, నేరళ్ల రాజు, ఏగోలం ప్రభాకర్ గౌడ్, ముస్కెన ముత్తయ్య, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఐ మల్లేశంను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

రాజన్న ఆలయ సమాచారం



- రాజన్న ఆలయంలో మంగళవారం ఉదయం 3.45 నుంచి 4 గంటల వరకు మంగళవాయిద్యాలు.
- ఉదయం 4 నుంచి 4-30 గంటల వరకు సుప్రభాతసేవ.
- ఉదయం 4-30 నుంచి 5 గంటలవరకు స్వామివారి దర్శనం.
- ఉదయం 5 గంటల నుంచి 6 -30 వరకు అర్చకులతో ప్రాతఃకాలపూజ. గర్భగుడిప్రవేశం నిలిపివేత. లఘు దర్శనం ఉంటుంది.
- ఉదయం 6-30 నుంచి 9-30 వరకు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. ఈ సమయంలో భక్తులకు గర్భగుడి ప్రవేశంలేదు. లఘు దర్శనం మాత్రమే ఉంటుంది.
- ఉదయం 9-30నుంచి 2-30 వరకు స్వామివారిని లఘు దర్శనంమాత్రమే చేసుకోవచ్చు.
- మధ్యాహ్నం 2-30 నుంచి 3 గంటలవరకు స్వామివారికి అన్నపూజ, మహానివేదన. భక్తులకు దర్శనం ఉండదు.
- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు లఘు దర్శనం మాత్రమే చేసుకోవచ్చు.
- సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7 వరకు స్వామివారికి ప్రదోష పూజ ఉంటుంది. భక్తులు లఘు దర్శనం చేసుకోవచ్చు.
- రాత్రి 7 నుంచి 9 గంటల వరకు లఘు దర్శనం.
- రాత్రి 9 గంటల నుంచి 10 గంటలవరకు స్వామివారికి నిశిపూజ. లఘు దర్శనం.
- రాత్రి 10 నుంచి 10.30 వరకు స్వామివారికి ప వళింపుసేవ. అనంతరం ఆలయం మూసివేత.

- వేములవాడ కల్చరల్

వెల్లివిరిసిన దేశభక్తి

కోరుట్లటౌన్/కోరుట్ల: కోరుట్లలో సోమవారం నిర్వహించిన నిత్యజనగణమన కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనగణమన 101 జాతీయ జెండాల ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్యతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రా రంభించారు. అనంతరం పాత బస్టాండు వద్ద జాతీయ రహదారిని ఆనుకొని ఏర్పాటు చేసిన భారత త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు ఎగరవేశారు. దేశం కోసం అమరులైన త్యాగదనుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశంలో మొదటిసారిగా 101 జెండాల ఆవిష్కరణను జాతీయ రికార్డుగా పరిగణిస్తూ తెలుగు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల్లో దేశభక్తిని ఇనుమడింపజేసేలా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. దేశ భవిత యువత చేతుల్లో వుందని జాతి గౌరవాన్ని ప్రపంచం గర్వించేలా తమ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు తెలుగు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు పురస్కారాన్ని వ్యవస్థాపకుడు చింతబట్ల వెంకటచారి వర్తక సంఘం ప్రతినిధులకు అందజేశారు. జాతీయ పతాకాల ఆవిష్కరణలో భాగంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కాగా, నిత్య జనగణమన పట్టణంలో నిత్యం ఉదయం 9 గంటలకు లౌడ్ స్పీకర్ల ద్వారా గీతాన్ని ప్రసారం చేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ అధ్యక్షుడు శీలం వేణుగోపాల్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, రాష్ట్ర సమరాసతా వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్, బీజే పీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు రఫీయోద్దీన్, మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, మండల విద్యాధికారి నరేశం, కిరాణ వర్తక సం ఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్, కార్యదర్శి నీలి సంతోశ్, కోశాధికారి శ్రీపతి సోమశేఖర్, పుల్లూరి గోపాల్, మంచాల జగన్, మంత్రి శ్రీమన్నారాయణ, గూడూరి అశోక్, వంగ ప్రభాకర్, గిరి, మక్సూద్ అలీ, కోటగిరి ప్రసాద్, గ్యాదె జగన్, మానుక రాజేంద్రప్రసాద్, జిల్లా శ్రీనివాస్, ఎలిమిల్ల రాంరాయణ, రాజలింగం, ప్రతాప్, శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులున్నారు.

సినిమాలు

సిరిసిల్ల

నటరాజ్ డీలక్స్	హలో..
విమల్	ఎంసీఏ
శ్రీలక్ష్మి	2 కంట్రీస్

వేములవాడ

శ్రీరాజరాజేశ్వర	ఎంసీఏ
శివరామకృష్ణ	హలో..



నృసింహుడు దయచూపాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



చీఫ్‌విప్‌ను సన్మానిస్తున్న ధర్మకర్తలు

ధర్మపురి టౌన్ : నూతన సంవత్సరంలో తెలంగాణ అభివృద్ధికి ధర్మపురి నృసింహుడు దయ చూపాలని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కోరారు. ఆంగ్లనూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ధర్మపురి లక్ష్మీనృసింహ స్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో దేవస్థాన వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనాలు ఇవ్వగా, ధర్మకర్తలు ఆయనకు స్వామి వారి శేష వస్త్రం కప్పి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు చెందకుండా స్వామి వారు వారికి సిరి, సంపదలు ఇవ్వాలని ప్రజలంత ఆనందంగా ఉండాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. ఆయన ప్రజలకు, అధికారులకు, నాయకులకు ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఇనుగంటి వెంకటేశ్వర్ రావు, అక్కనపెల్లి శ్రీనివాస్, మురికి బాగ్యలక్ష్మి, జెట్టి రాజన్న, మామిడి లింగన్న, నాయకులు బల్యపెల్లి లింగన్న, సౌళ్ల భీమయ్య, ఒడ్నాల మ ల్లేశం, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శాలువా కప్పతున్న ధర్మకర్త

కలెక్టర్ ప్రత్యేక పూజలు..

ధర్మపురి టౌన్ : ఆంగ్ల నూతన సంవత్సరం పురష్కరించుకొని ధర్మపురి లక్ష్మీనృసింహ స్వామిని సోమవారం కలెక్టర్ శరత్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పండితుడు బొజ్జ రమేశ్ శర్మ ఆశీర్వచనాలు అందించ గా, ధర్మకర్త ఇనుగంటి వెంకటేశ్వర్ రావు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాన్ని కప్పి ప్రసాదాన్ని అందజేశారు.

మున్నూరుకాపు సంఘం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

చందుర్తి : మండలంలోని తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా గాలిపెల్లి కాశయ్య, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల జలపతి, కామిడి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా పెరుక మల్లేశం, గాలిపెల్లి దేవయ్య, గాలిపెల్లి రాజయ్య, కోశాధికారిగా ఎడ్ల కుషాలు, సలహాదారుగా ఎడ్ల నర్సయ్య, ఎడ్ల కుషా ఎన్నికయ్యారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని కార్యవర్గ సభ్యులు తెలిపారు.

సామూహిక కుంకుమ పూజలు



కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

కోనరావుపేట : ధనుర్మాసం సందర్భంగా మండలంలోని సుద్దాల గ్రామంలో సోమవారం మహిళలు చెన్నకేశవాలయంలో సామూహిక కుంకుమ నిర్వహించారు. మహిళలు పాల్గొన్నారు.

సిరిసిల్ల

ntnews.com ntrajanna.com

- ఘనంగా న్యూఇయర్ వేడుకలు
- కేక్‌లు కట్ చేసి జిల్లావ్యాప్తంగా సంబురాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఉత్సాహంతో పని చేయాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపు



కలెక్టర్, జేసికి పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలుపున్న టీఎన్జీవోస్ నాయకులు



సిరిసిల్ల టౌన్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు

'నూతనో'త్సాహం!

సిరిసిల్ల, నమస్తే తెలంగాణ: కొత్త సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నడిపించేందుకు అధికారులు కొత్త ఉత్సాహంతో పనిచేయాలని కలెక్టర్ కృష్ణభాస్కర్‌సూచించారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్, జేసీ యాస్మిన్‌బాషా కేక్ కట్ చేసి, సంబురాల్లో పాల్గొన్నారు. డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, తహసీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టర్, జేసీని కలిసి పూలమొక్కను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ తినిపించి, సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గడిచిన ఏడాదిలో జిల్లాలో అధికారుల పనితీరు చాలా మెరుగ్గా ఉందనీ, అదే స్ఫూర్తితో ముందుకెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింతగా చేరువయ్యేలా చూడాలని కోరారు. గతేడాది జిల్లా స్వచ్ఛదర్పన్, పారిశుధ్యం, ఓడీఎఫ్, భూరికార్డుల నవీకరణ తదితర అంశాల్లో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి శేఖర్, డీడబ్ల్యూవో సరస్వతి, ఏవో గంగయ్య, డీపీఆర్వో ఎం.దశరథం, తహసీల్దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సదానందం, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎ.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్, కోశాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

సిరిసిల్లక్రైం: శాంతి భద్రతల పరిరక్షణ తమ కర్తవ్యమనీ, ఇదే స్ఫూర్తితో ఈ ఏడాదిలో నూతన ఉత్తేజంతో పోలీస్‌శాఖ పనిచేయాలని ఎస్పీ విశ్వజిత్ కాంపాటి అన్నారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా, బెటాలియన్, హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరుకున్నారు. ఎస్పీ విశ్వజిత్ కాంపాటికి అడిషనల్ ఎస్పీ పి.రవీందర్‌రావు, డీఎస్పీలు వెంకటరమణ, చంద్రశేఖర్, సీఐలు, ఎస్ఐలు పూలమొక్కలు, పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ, అధికారులు, ప్రజల సహకారం కీలకమన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విధులు నిర్వహించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ రమేశ్, ఆర్ఐ రజనీకాంత్, సుబ్రమణ్యం, డీఎస్పీలు, సీఐలు శ్రీనివాసరావు, అనిల్, రఘుచందర్, రవీందర్, సీసీఎస్, ఎస్‌బీఎస్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

2018కి ఘన స్వాగతం

సిరిసిల్ల టౌన్: ఎన్నో వినోదాలు.. మరెన్నో విషాదాలు.. మధురానుభవాలు మిగిల్చిన 2017 సంవత్సరానికి సిరిసిల్ల ప్రజలు వీడ్కోలు పలికారు. కోటి ఆశల పల్లకీలో ఆనందోత్సాహాల మధ్య 2018 సంవత్సరానికి ఆత్మీయ స్వాగతం పలికారు. చాలా మంది ఇంటి ముందర అందమైన రంగవల్లులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి దాటే దాకా పట్టణమంతా ఒకటే సందడి.. కాలనీలలో కేక్‌లు కట్ చేసి, సంబురాలు జరుపుకున్నారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ, ఎదురుపడిన వారందరినీ ఉత్సాహంగా పలకరిస్తూ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అవాంఛనీయ సంఘటలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. తెల్లవారుజాము నుంచే ప్రజలు ఆలయాలకు చేరుకుని, కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని ప్రత్యేక వేడుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

యాగశాలలో భక్తుల తాకిడి..

జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ట్రస్టు ఆధ్వర్యంలో అత్యంత పవిత్రంగా నిర్వహించిన అయుత చండీ యాగశాలలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. పీఠాధిపతులు వేదమంత్రాల మధ్య నిర్వహించిన యాగం హోమ కుండలలోని విభూదిని నుదిటిన పెట్టుకుంటే మంచి జరుగుతుందని తీసుకునేందుకు పోటీపడ్డారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ప్రార్థనా మందిరాలు భక్తులతో నిండిపోయాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే భక్తుల్లో ఆలయాలకు వెళ్లి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్త మండల కేంద్రంలోని పెంథకోస్తు చర్చి ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణారెడ్డి, పాస్టర్ ఏసురత్నం, రాజ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ గుడిసె ఐలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకున్నారు. మండలాధ్యక్షుడు జి.తిరుపతి, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, వైస్‌ఎంపీపీ డి.మల్లయ్య, సర్పంచులు ఎం.సంజీవ్, పర్శరాం, ఎం.శ్రీనివాస్, జి.భూపతిరెడ్డి, వినోద్, ఎంపీటీసీలు భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్లు సాదుల్, రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, నాయకులు జి.ముత్తయ్య, సి.నారాయణ, రాజశేఖర్, ఎ.బాలయ్య, వెంకటేశం, మల్లయ్య, భూమయ్య పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందు ముగ్గులు వేసి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

వీర్నపల్లి: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్, చేసి యువత సం బురాలు జరుపుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.



ఇల్లంతకుంట: టీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ..



సిరిసిల్ల టౌన్: హోమగుండంలోని విభూదిని తీసుకుంటున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట: సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ

3న 'మాతా సావిత్రిబాయి పూలే' జయంతి

కలెక్టరేట్: దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు 'మాతా సావిత్రిబాయి పూలే' జయంతిని ఈ నెల 3న సిరిసిల్లలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల దేవరాజు తెలిపారు. శివనగర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సం ఘం జిల్లా సమావేశాన్ని నిర్వహించగా, దేవరాజు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివన్నారు. జిల్లా పరిధిలో 40 మంది ఉత్తమ మహిళ ఉపాధ్యాయురాళ్లను ఈ నెల 3న స్థానిక పద్మనాయక ఏసీ ఫంక్షన్‌హాల్‌లో సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర భీకునాయక్, మండలాధ్యక్షుడు కరికె నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, లక్ష్మీనారాయణ, కొండికొప్పుల రవి, లచ్చయ్య, ముఖేశ్, రాజయ్య, రామస్వామి, బంటు బాలకిషన్, శ్రీనివాస్, రమేశ్, కిషన్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కనుల పండువలా పడిపూజ



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న మాలదారులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మహాపడిపూజ కార్యక్రమాలు కనులపండువలా సాగాయి. సాయిబాబా ఆలయ ప్రాంగణంలో మహా పడిపూజ పురస్కరించుకుని పలు కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. పల్లకీ సేవలో స్వామివారిని పురవీధుల గుండా అయ్యప్ప నామస్మరణలతో ఊరేగింపు చేపట్టారు. ఆలయంలో స్వామివారికి వేదపండితుల మంతోచ్ఛరణల మధ్య చక్రస్నానం వైభవం గా నిర్వహించారు. గురుస్వాములు రాజు, సుబ్బారావు ఆధ్వర్యంలో హరిహరపుత్ర నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురుస్వాములు పి.శ్రీనివాస్, కందుకూరి రవి, చకిలం మధు, కోలా బాపురెడ్డి, ద్యా గం నారాయణ, శ్రీనివాస్, నవీన్, సందీప్, అశోక్‌చారి పాల్గొన్నారు.



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న గురుస్వాములు

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

$= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D $= \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100$ = 35

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100$ = 22.85

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 -30	30 -40	40-50
Num—stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8}$ = 6.77

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-compaines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఏఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత


నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

పోలీసుశాఖలో పదోన్నతుల జాతర

■ ఇప్పటికే సీఐ, ఎస్‌ఐలకు పదోన్నతులు ■ తాజాగా హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్‌ఐలుగా ప్రమోషన్

సిరిసిల్ల క్రైం: పోలీసుశాఖలో వరుసగా పదోన్నతుల జాతర సాగుతున్నది. ఇప్పటికీ సీఐలు, ఎస్‌ఐలకు పదోన్నతులు కల్పించగా, తాజాగా సోమవారం ఉమ్మడి జిల్లాలో 47 మంది హెడ్‌కానిస్టేబుళ్లలకు ఏఎస్‌ఐలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జిల్లాలో పనిచేస్తున్న 8 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతి లభించింది. పదోన్నతితోపాటు పోస్టింగ్ కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరిలో జిల్లాలోని హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న యెంద్ర తుక్కయ్య(హెచ్‌సి-1527), ఖాజా మొయినొద్దీన్ (హెచ్‌సి-1480), ఖాజా జాయినుల్లావుద్దీన్(0980), గడ్డం వీరయ్య(హెచ్‌సి-1503),ఎండీ .నజిమొద్దీన్(1490), సయ్యద్ పాష(హెచ్‌సి-1482), సంటి ప్రమీల (హెచ్‌సి-2130), ఎం.రామచంద్రం(హెచ్‌సి-1660)లకు ఏఎస్‌ఐలుగా పదోన్నతులు వచ్చాయి. వీరిలో ఖాజా జాయినుల్లావుద్దీన్‌కు సిద్దిపేట జిల్లాకు పోస్టింగ్ ఇవ్వగా, మిగిలిన ఏడుగురు హెడ్ కానిస్టేబుళ్లకు జిల్లాలోనే పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం.

కవి, రచయిత చైతన్యప్రకాశ్‌కు ‘ఫెలోషిప్’ పై హర్షం


చైతన్యప్రకాశ్

కలెక్టరేట్: సాహిత్యమే జీవితంగా శ్వాసిస్తున్న ప్రఖ్యాత కవి, రచయిత చైతన్యప్రకాశ్‌కు తెలంగాణ సాహిత్య అకాడమీ ద్వారా ‘ఫెలోషిప్’ రావడంతో తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు దూడం సంపత్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘మూయని దర్వాజా’, ‘ఆమె’, ‘రేణ’ వంటి ప్రముఖ రచనలను చైతన్య ప్రకాశ్ వెలువరించడం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. మరికొన్ని సాహిత్య సృజన కార్యక్రమాలను చైతన్యప్రకాశ్‌కు అప్పగించడంపై కవులు, కళాకారులు కట్టా వేణు, కంది శ్రీనివాస్, పున్నంచందర్, మారుపాక శంకర్, సామల వివేకానంద్, మ్యాన సాగర్, కొలపురి మహేందర్, వెంగల నాగరాజు, దూడం మనోహర్, మాదాసు కరుణాకర్, సత్తు రవీందర్, మాట్ల కుమార్, చౌకి శ్రీనివాస్, నేరోజు రమేశ్, మేడి శరత్‌లు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చైతన్య మరెన్నో సామాజిక రచనలు వారి కలం నుంచి వెలువడాలని వారు కోరారు.

మార్చిలో జాతీయ షార్ట్, డాక్యుమెంటరీ ఫిలిం ఫెస్టివల్

కరీంనగర్ కల్చరల్: మార్చి మూడో వారంలో జాతీయ షార్ట్ డాక్యుమెంటరీ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించాలని కరీంనగర్ ఫిలిం సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. కరీంనగర్ ఎమ్మెల్సీ, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ గౌరవ సలహాదారులు నారదాసు లక్ష్మణ్‌రావు అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో ఔత్సాహికులు రూపొందిస్తున్న షార్ట్, డాక్యుమెంటరీల ప్రదర్శన కోసం కపిసో ఆధ్వర్యంలో ‘‘చిన్నితెర’’ పేరుతో వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. ప్రతి రెండవ, నాలుగవ శనివారం ఫిలింభవన్‌లో చిన్నతెర కార్యక్రమలో భాగంగా నిర్వహించాలన్న నిర్ణయం మేరకు తాము రూపొందించిన చిత్రాలను కపిసోకు పంపాలన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

కఫిసో ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు ఎన్ శ్రీనివాస్, వారాల ఆనంద్, అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, పొన్నం రవిచంద్ర, కోశాధికారి కె వెంకటేశంతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

జాతీయస్థాయి జిత్‌కొండో మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని ఛత్రశాల ఇండోర్ స్టేడియంలో ఈనెల 3 నుంచి 7వ తేదీ వరకు జరుగనున్న 63 వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) జాతీయస్థాయి జిత్‌కొండో మార్షల్ ఆర్ట్స్ పోటీలకు సీఎస్‌కేఐ అకాడమీకి చెందిన 6 గురు విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్ ఇ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీకరణ్, ఎస్ మనోజ్, ఎన్ కళ్యాణ్, వి వర్షిత్, బి తరుణ్‌జేతలు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్


వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరైన సీపీ, పోలీసులు

కరీంనగర్ క్రైం : తెలంగాణ పోలీస్ యాప్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి సోమవారం పోలీస్ కమిషనర్లు, వివిధ జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్, సీపీ కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, సంతోశ్‌కుమార్, ఆర్‌ఐలు జానిమియా, చంద్రశేఖర్, ఐటీ కోర్‌టీం ఇన్‌చార్జి ఖురేషి, పీడీ సెల్ ఇన్‌చార్జి ఫండరీ ఉన్నారు.

అయ్యప్ప దేవాలయంలో మహా లింగార్చన

కరీంనగర్ కల్చరల్ : పవిత్ర ధనుర్మాసంలో పూర్ణిమ సోమవారంను పురస్కరించుకొని నగరంలోని శ్రీహరహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గడ్డం ఉదయ్‌కిరణ్-జ్యోతి ఆధ్వర్యంలో సాయంత్రం పార్థీవ మహాలింగార్చన నిర్వహించారు. నగర ప్రధాన పురోహితుడు మంగళంపల్లి శ్రీనివాసశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో వేములవాడ రాజ రాజేశ్వర స్వామి క్షేత్ర ప్రధాన అర్చకులచే శ్రీ పార్థీవ మహ లింగార్చన, అయ్యప్ప స్వామి పడిపూజ, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. అనంతరం లక్షపుష్పార్చన చేశారు. అఖండ భజన సంకీర్తనలు, విశేష పుష్పాలంకరణ, నీరాజన పూర్వకంగా మహా పూజ అత్యంత వైభవంగా జరిపారు.


సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

కరీంనగర్ కల్చరల్ : నూతన సంవత్సరంను పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ-రాజేందర్ దంపతులు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావులు సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


సీఎం కేసీఆర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ దంపతులు

చెరువు శిఖం.. కబ్జామయం

■ ఆక్రమణల్లో జక్కుల చెరువు ■ నోటీసులిచ్చినా మారని తీరు..!
■ దర్జాగా కొనసాగిస్తున్న సేద్యం ■ మాకూ హక్కుందని మరో వర్గం వైరం
■ వీర్నపల్లిలో ఆగని ప్రభుత్వ భూముల పట్టా
■ తహసీల్దార్‌కు కంచర్ల గ్రామస్తుల ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: చెరువు శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి.. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు జలకళ తీసుకువచ్చేందుకు తెలంగాణ సర్కార్ ఓ వైపు ప్రయత్నిస్తుంటే, చెరు వు శిఖం, వాటిని ఆనుకుని ఉన్న భూములను కొందరు యథేచ్ఛగా కబ్జా చేసి, సాగు చేస్తున్నారు. దీంతో గ్రామస్తులు రెవెన్యూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ శివారులోని జక్కుల చెరువుకు శతాబ్దాల చరిత్ర ఉన్నది. వందలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ చెరువు కొంతకాలంగా మోడువారి జలకళ తప్పింది. ఇదే అదనుగా భావించిన కొందరు దశాబ్ద కాలంగా పలుకుబడితో సాగు చేసుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న వారిపై దాడికి దిగే ప్రయత్నం చేస్తున్నట్లు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. 131ఎకరాల విస్తీర్ణం గల చెరువు భూమిలో 12ఎకరాల వరకు అన్యాక్రాంతమైనట్లు సమాచారం. ఇటీవలే సదరు వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, వీఆర్వో సమక్షంలో కరెంటు కనెక్షన్ తొలగించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వీర్నపల్లి మండలం కంచర్ల, వీర్నపల్లి గ్రామాలకు సాగునీరు అందించే వెంకట్రాయిని చెరువును అనుకుని ఉన్న సర్వే నంబర్ 10/19 ఖాతా ననెంబర్ 74, 156, 317లో 9 ఎకరాల ప్రభుత్వ భూమిని రంగంపేటకు చెందిన వ్యక్తి ఇద్దరు కూతుర్లు, భార్య, పేరు మీద పట్టా చేయించుకోగా, గ్రామస్తులు రెవెన్యూ అధికారులపై తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



జక్కుల చెరువులో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట

■ సేద్యం కోసం మరో వర్గం

ఇదంతా గమనిస్తున్న బొప్పాపూర్ గ్రామానికి చెందిన భూమిలేని మరో వర్గం చెరువు శిఖం భూమిని మేమూ సాగు చేస్తామని రంగంలోకి దిగారు. భూమిని దున్నుకోవడానికి ప్రయత్నించగా, అప్పటికే సాగు చేస్తున్న వ్యక్తి నిర్వాకం అధికారులకు తెలియడంతో వీఆర్వో సమక్షంలో కరెంటు కనెక్షన్ తొలగింనట్లు గ్రామస్తులు తెలిపారు. కొత్తగా చెరువు భూమిలో సాగు చేయడనికి వచ్చిన వారితో ఇది వరకే సాగు చేస్తున్న వ్యక్తి గొడవకు దిగడంతో ఇరువర్గాల మధ్య కలహాలు పెరిగాయి. సామరస్యంగా మాట్లాడడానికి అక్కడికి వెళ్లిన గ్రామ ప్రజాప్రతినిధిపై సదరు వ్యక్తి దురుసుగా ప్రవర్తించడంతో సాగు పంచాయితీ ఠాణాకు చేరింది. శిఖం భూమిని ఏళ్ల తరబడి సాగు కేసు దర్యాప్తు జరుగుతున్నది. ఇంత జరుగుతున్నా కేసు నమోదైన వ్యక్తితోపాటు కొంత మంది చెరువు శిఖం భూమిలో సేద్యం చేయడం మాత్రం ఆపకపోవడం శోచనీయం. కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాలోని ప్రతి చెరువును నింపే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరం. అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

■ పలుకుబడి ఉన్నోళ్లకు సహకారం

వీర్నపల్లి మండలం వెంకట్రాయిని చెరువును ఆనుకుని ఉన్న 9ఎకరాల ప్రభుత్వ భూమిని చట్ట వ్యతిరేకంగా రెవెన్యూ అధికారుల సాయంతో రంగంపేటకు చెందిన వ్యక్తి పట్టా చేయించుకున్నట్లు కంచర్ల గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విచారణకు వెళ్లిన తహసీల్దార్ విజయ లలితకు గ్రామస్తులు వెంకట్రాయిని చెరువు పట్టా విషయంపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో చేసేవారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


కబ్జాకు గురైన జక్కుల చెరువు


వీర్నపల్లిలో అక్రమంగా పట్టా అయిన ప్రభుత్వ భూమి

■ ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు



ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. జక్కుల చెరువు శిఖం భూమిలో సాగు చేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చింది. సాగు చేసే వారికి ఇదివరకే నోటీసులు జారీ చేశాం. శిఖం భూమిలో ఎవ్వరినీ సాగు చేయనివ్వం. త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు చెరువు చుట్టూ కందకం తవ్విస్తాం.

- మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్


■ చర్యలు తీసుకోవాలి



వందలాది ఎకరాలకు సాగు నీరు అందించే చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. గ్రామస్తులకు తాగునీరు అందించే బోరుబావిని సాగుకు వినియోగిస్తున్నారు. ఊరుకు చెందిన భావిని, చెరువును కాపాడాలి. చెరువు శిఖం భూములు కబ్జా చేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

- రామభీమేశ్వర్, సర్పంచ్, బొప్పాపూర్


■ పరిష్కారం చూపాలి



గ్రామానికి చెందిన కొందరు చెరువు శిఖం భూములు కబ్జా చేసి, సాగు చేస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అధికారులు సర్వే చేసి, వారికి నోటీసులు జారీ చేశారు. అయినా వారు సాగు చేయడం దారుణం. అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

- వంగాల వసంత్, ఎంపీటీసీ బొప్పాపూర్

■ చెరువు నిండింతే ఇబ్బందులుండవు



చెరువు నిండింతే రైతులకు ఇబ్బందులుండవు. పశువులు మేతకు కొరత ఉండదు. అధికారులు స్పందించి శిఖం భూములు కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- మొదుసు మల్లారెడ్డి, రైతు, బొప్పాపూర్

కమిటీ నియామకం

ఎల్లారెడ్డిపేట: మండలం కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో గొల్లపల్లి రెడ్డి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా పాతూరి ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాంరెడ్డి, కోశాధికారిగా పాతూరి గోపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వల్లంపట్లలో మండల స్థాయి పోటీలు

ఇల్లంతకుంట:

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఈ నెల 6, 7 తేదీల్లో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని గ్రామ యూత్ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు ఉంటాయనీ, పాల్గొనే జట్టు సభ్యులు 4వ తేదీలోగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 99513–69319, 99895–74898 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

'నిరంతర విద్యుత్' కేసీఆర్ ఘనతే

■ ఎంపీపీ గుడిసె ఐలయ్య ■ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లంతకుంట: అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగా, వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ గుడిసె ఐలయ్య, జడ్పీటీసీ సిద్ధం వేణు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం వారు పలువురు పార్టీ నేతలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు జనవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు వ్యవసాయానికి నిరంత విద్యుత్ ఇవ్వలేదనీ, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. బీడు భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు ప్రాజెక్టులను సీఎం కేసీఆర్ శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని పేర్కొన్నారు. రైతులను ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, వైస్‌ఎంపీపీ దొంతి మల్లయ్య, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, సర్పంచులు మామిడి సంజీవ్, పర్శరాం, మ్యాకల శ్రీనివాస్, గుర్రం భూపతిరెడ్డి, వినోద్, ఎంపీటీసీలు భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్లు సాదుల్, రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, నాయకులు గుండ ముత్తయ్య, చల్ల నారాయణ, రాజశేఖర్, అవారు బాలయ్య, వెంకటేశం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా యూనిట్లు అందజేయనున్నామని ఎంపీడీవో సంధ్యారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కస్తూర్బాలకు కాస్మోటిక్స్

ధర్మపురి, నమస్తే తెలంగాణ: విద్యార్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు. ఆమేరకు అన్ని వర్గాల విద్యార్థులు చదువుకోవాలని వందలాది గురకులాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను కనీసం పట్టించుకోలేదు. తెలంగాణలో పాఠశాల విద్యార్థులకు సీఎం సకల సౌకర్యాలను కల్పిస్తున్నారు. పౌష్టికాహారం, వసతులు ఉంటేనే విద్యార్థులు చక్కగా చదువుకోగలుగుతారని భావించిన ప్రభుత్వం వారి సంక్షేమానికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నది...

■ ప్రస్తుతం 15 వస్తువులతో ..

కేజీబీవి విద్యార్థులకు 15 వస్తువులతో కూడిన కాస్మోటిక్ కిట్‌ను ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కిట్స్‌ను ఈవిద్యాసంవత్సరంలో ఈ నెలలోనే అందజేసి వచ్చే విద్యాసంవత్సరం నుంచి మూడు నెలలకోసారి నాలుగు విడతలుగా ఇవ్వనున్నారు. గతంలో రూ.100 కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం ఇచ్చేది. విద్యార్థునులు పాఠశాలల నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, ఏడాదిలో మూడు నాలుగు సార్లు ఇంటికి వెళ్లినప్పుడే కాస్మోటిక్ కొనుగోలు చేసేవారు. అయితే ఇప్పుడు డబ్బులు ఇవ్వకుండా విద్యార్థునులకు అవసరమైన వస్తువులను ఇస్తే బాగుంటుందని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు 15 వస్తువులతో కూడిన కాస్మోటిక్ కిట్‌ను రూపొందించింది. కిట్‌లో సబ్బులు, షాంపూ, కొబ్బరి నూనె, పౌడర్, దుస్తులు, రిబ్బన్లు, మస్కిటోకాయిల్, శుభ్రతకు లిక్విడ్, దెవ్వెన, నాప్కిన్లు, టూత్‌పేస్టు, టూత్‌బ్రెష్, బొట్టుబిళ్లలు, జుట్టు రబ్బరు బ్యాండ్లు తదితర వస్తువులుంటాయని అధికారులు తెలిపారు...

■ విద్యార్థినులకు కిట్లు..

జిల్లాలోని 14 కస్తూర్బా పాఠశాలలున్నాయి., వాటిలో దాదాపుగా 2800 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ప్రభుత్వమిచ్చే కాస్మోటిక్ కిట్స్ వారందరికీ అందనున్నాయి. ఇక నుంచి తమకు అవసరమైన వస్తువులను ప్రభుత్వమే ఇవ్వనున్నదనే విషయం తెలుసుకొని విద్యార్థునులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



ఎస్పీ విశ్వజిత్‌కు మొక్క అందజేస్తున్న అడిషనల్ ఎస్పీ రవీందర్‌రావు



బోయినపల్లి: డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు



వేములవాడ రూరల్ : తిప్పాపూర్‌లో కేక్‌కట్ చేస్తున్న ఆది శ్రీనివాస్

తొలి వేడుక అదిరే..

- అంబరాన్నంటిన కొత్త సంవత్సర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- క్యాంప్ కార్యాలయాల్లో కేక్ కట్ చేసిన కలెక్టర్, ఎస్పీ

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సోమవారం జిల్లావ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి. జిల్లాకేంద్రంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కృష్ణభాస్కర్, జేసీ యాస్మిన్‌బాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విశ్వజిత్ కేక్ కట్ చేశారు. వేములవాడ రాజన్న క్షేత్రంతోపాటు జిల్లాలోని అన్నీ ఆలయాలకు 'నూతన' శోభ వచ్చింది. ఊరూరా యువత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కోనరావుపేట: కొలనూర్‌లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్



ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేస్తున్న బెటాలియన్ కమాండెంట్ రమేశ్, సంబురాల్లో ఎస్పీ విశ్వజిత్, అడిషనల్ ఎస్పీ రవీందర్‌రావు



బోయినపల్లి : నాయకులతో కేక్ కట్ చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే బొడిగ శోభ



వేములవాడ రూరల్ : శాత్రాజుపల్లిలో నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న చర్చిఫాదర్



సిరిసిల్లటౌన్: సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి



సిరిసిల్లటౌన్: గండదీపంలో నూనె పోస్తున్న చిన్నారి

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వేర్వేరు కారణాలతో

ముగ్గురి బలవన్మరణం



నర్సయ్య



గంగయ్య మృతదేహం

మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సంకోజి మంగ (27) మన స్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ సతీశ్ సోమవారం తెలిపారు. నిరు పేద కుటుంబానికి చెందిన మంగకు ఆర్థిక ఇబ్బందులతో పాటు, వివాహం కావడం లేదని తీవ్ర మనస్తా పానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఆమె తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మద్దులపల్లిలో వృద్ధుడి ఆత్మహత్య

పెగడపల్లి: పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రా మంలో అంకమల్ల నర్స య్య (80) అనే వృద్ధుడు సోమవారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ట్లు ఎస్‌ఐ బలిజపల్లి జీవన్ తెలిపారు. వృద్ధాప్యానికి తోడు, అనారోగ్యం కారణాల వల్ల ఇంట్లోనుం చి వెళ్లిపోయిన నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. కొడుకు శంకర్ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

మతిస్థిమితం లేక ఒకరు

మల్యాల : మల్యాల మండలంలోని మానాల గ్రామంలో మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్య చే సుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్ర కారం .. మానాల గ్రా మానికి చెందిన పోచంపెల్లి గంగ య్య (65) కొంతకాలంగా తాగుడుకు బానిసై మ తిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో సోమవా రం తన ఇంటి సమీపంలోని పొదల్లోకి వెళ్లి సీతాఫల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

ఆలయంలో చోరీ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామం లో సీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం తెల్ల వారు జామున గుర్తు తెలియని వ్యక్తులు ఆ లయంలో చొరబడి అమ్మవారి పుస్తె, హుండీ పగలగొట్టారు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా.. డిసెంబర్ 31న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అమ్మవారి పుస్తె ఎత్తుకెళ్లడంతో పాటు హుండీని పగల గొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నా రు. గ్రామ సర్పంచ్ రంగు సులోచన, గ్రామస్తులు ఆల యం వద్దకు చేరు కొని వివరాలు తెలుసుకుని ఎస్‌ఐ ఆరోగ్యంకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ పరిసరా లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

ఒకరికి గాయాలు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని మంగెళ గ్రామాని కి చెందిన పెంద్రం మహేందర్ అనే యువకు డు ప్రమాదవ శాత్తూ ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయ పడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. పెంద్రం మహేందర్ ఆది వారం రాత్రి బైక్‌పై మంగెళకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కొల్వాయి సమీపంలో కిందపడిపోవడంతో తలకు గాయాల య్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు.

అవగాహన ర్యాలీ

రాయికల్ : రాయికల్ మండలం రామాజీపేట్‌లో ఎన్‌సిసి విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రతపై సోమవారం అవగాహన ర్యాలీ తీశారు. జగిత్యాలకు చెందిన రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామాజీపేట్‌లో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిబిరం ఐదో రోజున గ్రామస్తులకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించి చెట్ల పెంపకం వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకతను వివరించారు. చెట్లే మానవాళికి జీవనాధారమని మొక్కలు పెంచడంపై నిర్లక్ష్యం చేయవద్దన్నారు.



దుండగులు పగలగొట్టిన హుండీ

అధ్యయనానికి మన అధికారులు



పాలీహౌస్‌లో సాగు చేస్తున్న పంటలు

కమాన్‌పూర్: డ్రిప్, పాలీహౌస్ పద్ధతులను ప్రపం చానికి పరిచయం చేసి, ఎడారి దేశంలో సిరులు పండి స్తున్న ఇజ్రాయెల్ దేశస్తులు, అనతికాలంలోనే సేద్యంలో నూతన ఒరవడి సృష్టిస్తున్నారు. మురుగు నీటిని శుద్ధి చేసి, వ్యవసాయానికి మళ్లించి అద్భుతంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుండగా, ఈ క్రమంలో అక్కడి సాగు పద్ధతులను తెలంగాణ రాష్ట్రం లోని రైతులకు పరిచయం చేసి, వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఈ క్రమంలో మన వ్యవసాయ అధికారులను స్టడీ టూర్ పేరిట అక్కడికి పంపించాలని ఇటీవలే నిర్ణయించగా, త్వరలో ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి జిల్లా అధి కారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లా నుంచి మొత్తం 20 మంది వ్యవసాయ శాఖ అధికారుల, ఐదు గురు ఉద్యానవన శాఖ అధికారుల బృందం 'ఎక్స్‌ఫో జర్ విజిట్' పేరిట ఇజ్రాయిల్ దేశంలో పర్యటించను న్నారు. తక్కువ వర్షపాతం ఉన్న వాతావరణ పరిస్థితు ల్లోనూ పంటలు సాగు, నీటి వనరుల సద్వినియోగం అక్కడ అమలవుతుండగా, వాటిని క్షేత్ర స్థాయిలో పరి శీలన, అధ్యయనం చేయనున్నారు. అయితే జిల్లా నుంచి ఇజ్రాయెల్ దేశానికి వెళ్లే అధికారుల బృందంలో మొదట కొంత మందికే పాస్ పోర్టు ఉండగా, మిగతా వారికీ పాస్‌పోర్ట్ సమకూర్చాలని నిర్ణయించి, ప్రత్యేకంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వ ర్యంలో హైదరాబాద్‌లో పాస్ పోర్ట్ మేళా నిర్వహించి అందించింది. అయితే అందరినీ ఒకే సారి కాకుండా విడతల వారీగా పంపించాలని నిర్ణయం జరుగగా, మొదటి విడతగా కొంత మందిని ఈ నెల మొదటి వారంలో పంపించనున్నారు. ఈ మేరకు జిల్లాకు అధి కారుల పాస్‌పోర్ట్ నెంబర్లతో పాటు వివరాలను ఇప్ప టికే రాష్ట్ర వ్యవసాయశాఖకు పంపించారు.

ఇజ్రాయెల్ ఆదర్శం..!

ఆధునిక, సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. గతంలో రాష్ట్రం నుంచి కొంత మంది అధికారులు మాత్రమే ఇజ్రాయెల్ వెళ్లారు. వారంతా ఉన్నతాధికారులే కావడంతో క్షేత్ర స్థాయిలో అక్కడి పద్ధతులను ఇక్కడి రైతులకు వివరించి, పూర్తి స్థాయిలో అవగాహన కల్పించలేకపోయారు. దీంతో ఈ సారి వ్యవసాయ శాఖ అధికారులందరినీ పంపించి ఆధునిక, సాంకేతిక పద్ధతులపై అధ్యయనం చేయిం చాలని సంకల్పించింది. దీంతో ఆయా మండలాల అధికారులు పరిశీలించిన విధానాలు, అంశాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించి చైతన్యం చేసే అవకాశా లుంటాయి. ఎడారి దేశం, నీటి వసతులు చాలా తక్కు వగా ఉన్నప్పటికీ ఆధునిక, సాంకేతిక పద్ధతుల్లో వ్యవ సాయం చేసి అధిక పంట దిగుబడులు సాధిస్తున్నారు. డ్రిప్, పాలీహౌస్ పద్ధతుల తోపాటు శుద్ధి చేసిన మురుగు నీటితో సేద్యం చేస్తుండడం, అధునాతన విధానాలను ఉపయోగిస్తూ సాగు యావత్తు యాంత్రీక రణ చేపట్టడడం ఆ దేశ ప్రత్యేకత. ఈ విధానాలన్నీం టిని తెలంగాణ రైతాంగానికి పరిచయం చేయనున్నారు.

పర్యటనకు వెళ్లేది వీరే..!

జిల్లాలోని 25 మంది పర్యటనకు వెళ్లనున్నారు. వారిలో తిరుమల్ ప్రసాద్ (డీఏవో), ఆర్.శ్రీనివాస రాజు (ఏడీఏ శిక్షణ,- డీఏవో కార్యాలయం), ఎండీ జాకీర్‌అలీ(ఏడీఏ-పెద్దపల్లి), ఎం వినయ్ భాస్కర్ (ఏ డీఏ-మంథని), జీ. పాతిభ సులక్షణ (ఏవో టెక్నికల్- డీఏవో కార్యాలయం), ఈ అనిత (ఏవో, టెక్నికల్-డీ ఏవో కార్యాలయం), కే ప్రకాశ్(ఎంఏవో -పెద్దపల్లి), జే. సురేందర్(ఎంఏవో- సుల్తానాబాద్), టీ కమలా కర్(ఎంఏవో-శ్రీరాంపూర్), డీ నాగరాజు (ఎంఏవో- ఓదెల), టీ చేతన (ఎంఏవో- జూలపల్లి), డీ సాయి శాంతన్ కుమార్ (ఎంఏవో-ధర్మారం), కే డేవిడ్‌రాజ్ (ఎంఏవో-ఎలిగేడ్), కే అలివేని (ఎంఏవో-రామ గుండం), టీ స్పందన(ఎంఏవో-పాలకుర్తి), బీ రాంబాబు (ఎంఏవో-అంతర్గాం), కే యోగిత(ఎంఏ వో-మంథని), సీహెచ్. శ్రీకాంత్ (ఎంఏవో - ముత్తారం), బండి ప్రమోద్‌కుమార్ (ఎంఏవో- కమా న్‌పూర్), బీ మోహన్ (ఎంఏవో - రామగిరి) పర్యట నకు వెళ్లనున్నారు. అలాగే దేవేందర్‌రావు (జిల్లా ఉద్యానవనశాఖ అధికారి)తో పాటు జ్యోతి (పెద్దపల్లి క్లస్టర్), శ్రీకాంత్ (రామగుండం క్లస్టర్), సోమశేఖర్(మంథని క్లస్టర్), బీ మల్లయ్య(జూలపల్లి, ఎలిగేడ్ క్లస్టర్) సైతం పర్యటనకు వెళ్లే అవకాశాలున్నాయి.


ఇజ్రాయెల్ విధానాలు అమలు చేస్తాం..



ఇజ్రాయెల్ దేశంలోని ఆధు నిక పద్ధతులతో అధిక దిగుబ డులు సాధించే దిశగా చర్యలు చేపట్టేందుకే ప్రభుత్వం ఈ పర్యట నకు పంపిస్తున్నది. అక్కడి విధానా లను అధ్యయనం చేసి క్షేత్ర స్థాయిలో ఇక్కడ అమలు చేసే విధంగా ప్రణాళి కలను రూపొందిస్తాం. ఈ నెల మొదటి వారంలో పర్యటనకు వెళ్లే అవకాశముంది.

- తిరుమల్ ప్రసాద్, డీఏఓ

మంచి ఫలితం ఉంటుంది..



వ్యవసాయ అధికారుల క్షేత్ర స్థాయి పర్యటన, అధ్యయనంతో మరింత అవగా హన వస్తుంది. ఆ విధానాలను మన రాష్ట్రంలో అవలం భిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆధు నిక పద్ధతులతో రైతాంగానికి మేలు చేయడంలో భాగంగా ప్రభుత్వం పర్యటనకు పంపిస్తుండడం మంచి పరిణామం.

- బండి ప్రమోద్‌కుమార్, ఏఓ, కమాన్‌పూర్


మంథని ఆర్డీఓ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్డీఓ, స్వాములు

చొప్పదండి, నమస్తే తెలంగాణ: కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మంథని ఆర్డీఓ, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో బైరం పద్మయ్య సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆధ్వర్యంలో గొల్లపల్లి శ్రావణ్ గురుస్వామి నిర్వహించిన పడిపూజలో కన్నె స్వాములు పడిముట్టించారు. అనంతరం స్వాములకు ఆర్డీఓ భిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీసభ్యుడు ఇప్పనపల్లి సాంబయ్య, స్వాములు పాల్గొన్నారు.





'24గంటలు' సక్సెస్

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు



శంకరపట్నం: కేశవపట్నంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

(రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో డిసెంబర్ 29 నుంచే వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా విజయవంతంగా కొనసాగుతున్నది. ఆ రోజు తెల్లవారు జాము 4.00 గంటల నుంచి రైతులకు అందుబాటులోకి వచ్చింది. సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరించుకునేందుకు వీలుగా మూడు రోజుల ముందు నుంచే సరఫరా చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మూడు రోజులు ఎలాంటి ఇబ్బందులూ ఎదురు కాకపోవడంతో సోమవారం నుంచి అధికారికంగా సరఫరా చేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో జూలై 18 నుంచి నవంబర్ నెలాఖరు వరకు నిరంతర సరఫరా చేసిన అనుభవం ఉమ్మడి జిల్లా అధికారులకు ఎంతో ఉపయోగ పడిందని ఎన్పీడీసీఎస్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మాధవ రావు అభిప్రాయపడ్డారు.

హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విద్యుత్ సంక్షోభాలను ఎదుర్కొన్న రైతులకు ప్రస్తుతం ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే విద్యుత్‌ను వాడుకునే అవకాశం రావడంతో ఎంతో సంతోషిస్తున్నారు. విద్యుత్ కోతలు అమలులో ఉన్న సమయంలో రాత్రనకా పగలనకా పొలాల వద్దనే పడిగాపులు పడిన రైతులు ఎందరో విద్యుత్ షాక్‌లు, పాము కాట్లకు బలైపోయారు. అప్పటి చీకటి రోజులు ప్రస్తుతం గుర్తు చేసుకుంటున్నారు. ఇందుకు భిన్నంగా ఇప్పుడు శాశ్వత నిరంతర విద్యుత్ పొందుతుండడంతో రైతుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు, రైతు సమన్వయ సమితులు, మార్కెట్ కమిటీల ప్రతినిధులు సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ తమకు ఇవ్వని హామీని కూడా నెరవేర్చుతున్నారని ఆయన చిత్రపటాలకు గ్రామ గ్రామాన క్షీరాభిషేకాలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు.


పర్యవేక్షిస్తున్న విద్యుత్ అధికారులు

నిరంతర విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది వానా కాలం సీజన్‌లో ప్రయోగాత్మకంగా నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసిన అనుభవం ఇపుడు శాశ్వత నిరంతర విద్యుత్తు సరఫరాలో ఉపయోగపడుతోందని అధికారులు చెబుతున్నారు. గత వానా కాలం సీజన్‌లో రోజుకు 16 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సరఫరా చేయగలిగారు. ప్రస్తుతం మూడు రోజులుగా జరుగుతున్న నిరంతర విద్యుత్తు సరఫరాలో 15.8 మిలియన్ యూనిట్ల వినియోగం దాటడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని ఎస్ఈ మాధవరావు స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా ఉండే తమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన రైతులను కోరుతున్నారు.



మల్లాపూర్‌లో..

రైతుల బాధలు తెలిసిన సీఎం



రైతుల బాధలు తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. అందువల్లనే రైతుల పక్షాన నిలిచి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతుల కోసం మన రాష్ట్రంలో ఉన్న పథకాలు మరెక్కడా ఏ ప్రభుత్వమూ చేపట్టడం లేదు. మాలాంటి రైతులందరూ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారు.

- లాండే తిరుపతి, ఎగ్లల్, చందుర్తి


ఉచిత విద్యుత్ సాహస నిర్ణయం



రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సాహసమైంది. ఈ విషయమై ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వైపు చూస్తున్నాయి. గత 57 ఏళ్ల కాలంలో ఏనాడూ ఏ ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు రైతుల కోసం పెట్టలేదు.

- పుగిలే శ్రీనివాస్, కిష్టంపేట, చందుర్తి

సీఎంకు రుణపడి ఉంటాం



రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఎంతో పయోగంగా ఉంటుంది. ఇంత మంచి నిర్ణయం తీసుకున్నందుకు మేమంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. కరెంటును అందుబాటులోకి తెచ్చినట్లుగా నీటిని పూర్తి స్థాయిలో అందిస్తే ఏడాదికి మూడు పంటలు తీసే అవకాశం ఉంటుంది.

- సద్ది రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట

కరెంటు కష్టాలు తొలిగినట్లే..



ఇన్నేళ్లుగా కరెంటు కోసం కష్టపడ్డం. తెలంగాణ వచ్చినంక మా బతుకులు మారుతున్నయి. రోజంతా కరెంటు ఇస్తానన్న కేసీఆర్ మాటలు రైతుల్లో సంతోషాన్ని నింపుతున్నయి. రైతు బిడ్డ కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-గోపాల్‌రావు, గంభీరావుపేట

చాలా సంతోషంగా ఉంది



రెండు పంటలకు పెట్టుబడి అందించనున్న సర్కారు మళ్లీ 24 గంటలు కరెంటు ఇస్తామనడంతో సంతోషంగా ఉంది. కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని బాగున్నాయి. తెలంగాణలో మాకు మంచి రోజులు వస్తున్నాయ్.

-ఉప్పల పెద్దనర్సయ్య, వీర్నపల్లి


రైతులకు ఎంతో మేలు



వ్యవసాయానికి 24 గంటల కరెంటియ్యడంతో మాలాంటి రైతులకు ఎంతో మేలు జరుగుతది. రైతులు ఏ టైంకన్నా బావి కాడికెళ్లి, కరెంట్ మోటర్ పెట్టుకోవచ్చు. రోజంతా కరెంట్ ఉండడంతో బావిలో నీళ్లున్నప్పుడే మోటార్ ఆన్ చేసి పొలానికి నీళ్లు పారించవచ్చు.

-పురం సత్యంరావు, వేములవాడ


24 గంటల విద్యుత్ హర్షణీయం



ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడం హర్షణీయం. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు స్వయానా రైతు కావడం వల్లే, రైతులకు కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి.

- ఇనుకొండ మోహన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, పెగడపల్లి

ఇన్నాళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాం



తెలంగాణ ప్రభుత్వం నిరంతరంగా కరెంట్ ఇస్తుండడం అభినందనీయం. ముఖ్యమంత్రి రైతుల కష్టాలను తెలుసుకుని దానికనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. 24 గంటలు కరెంట్‌తో పొలం వద్దకు ఎప్పుడైనా వెళ్లి కరెంట్ పెట్టుకోవచ్చు. రాత్రిళ్లు పొలం వద్దకు ఇన్నాళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నం.

కోటయ్యగారి రాజిరెడ్డి, వీర్నపల్లి

రాత్రి బాధలు తప్పుతయ్



మన తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చి మంచి పని చేసింది. ఇక నుంచి రాత్రి సమయంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే బాధలు తప్పుతయ్. రాత్రి పూట కరెంట్ మోటార్ల వద్దకు రైతులు వెళ్లినప్పుడు ఎన్నో బాధలు ఉండేవి. అప్పుడు వ్యవసాయ బావుల కింద పంటలు పండించుకునుడు ఎంతో ఇబ్బంది ఉండేది. కానీ ఇప్పుడు మన ప్రభుత్వ ఆ బాధలను తీర్చడం ఎంతో ఆనందం.

- వరికెల బాపురావు, జోగాపూర్

అంబరాన్నంటిన 'కొత్త' సంబురం

- కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న నాయకులు, యువకులు.
- ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే శోభ



వేములవాడ : రాజన్న ఆలయం ముందు కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్, ఎస్పీ విశ్వజిత్



బోయినపల్లి: తడగొండ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే శోభ



వేములవాడ రూరల్ : కేక్ కట్ చేస్తున్న యాదవ సంఘం నాయకులు

వేములవాడ, నమస్తేతెలంగాణ : నూతన సంవత్సర వేడుకలను ఎస్పీ విశ్వజిత్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి 12 గంటల తర్వాత జరుపుకున్నారు. ఆలయం ఎదుట ఎస్పీ, వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పట్టణ సీఐ వెంకటస్వామి, రూరల్ సీఐ రఘుచందన్, ఎస్ఐలు సైదారావు, రాజశేఖర్, గులాం నబీ షఫీ, తదితరులు ఉన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అవాంఛీనయ సంఘటనలు జరగకుండా ఎస్పీ ఆదివారం రాత్రి వేములవాడలో పర్యవేక్షించారు. పలు వీధుల్లో ద్విచక్రవాహనంపై సిబ్బందితో కలిసి తిరిగారు.

వేములవాడ రూరల్ : వేములవాడ మండలంలోని ఆలయాల్లో, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తిప్పాపూర్ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బీ జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, ఆటోయూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని కేక్‌ను క ట్‌చేశారు. శాత్రాజుపల్లి చర్చిలో ఫాదర్ తిమోతి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబంరాలు జరుపుకున్నారు. రూరల్ ఎస్ఐ రాజశేఖర్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

అఖిల భారత యూత్ ఆధ్వర్యంలో..

వేములవాడ మండలం తిప్పాపూర్‌లో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సంతోష్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా ఏర్పాటు చేసిన సభకు తరలివచ్చిన సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం యూత్ అధ్యక్షులు గడ్డం బాలరాజు, నాయకులు అదరవేని శ్రీనివాస్, మానుక బాలరాజు, శ్రీనివాస్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : స్థానిక చార్వాక వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మార్కెట్ చైర్మన్ దప్పుల అశోక్ పాల్గొని కేక్‌కట్ చేశారు. చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో సీఐ కూజ విజయ్‌కుమార్, ఎస్ఐ పంజాల మల్లేశం గౌడ్, సెస్ కార్యలయంలో డైరెక్టర్ అల్లాడి రమేశ్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సంఘం నాయకులు వుచ్చిడి రాజిరెడ్డి, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇందూరి రాములు, మర్రి గౌరయ్య, ద య్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, కొట్టె లింగయ్య, చిం తం రాములు, దేవరాజు, గంగరాం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శోభను కలసిన నాయకులు

బోయినపల్లి : ఎమ్మెల్యే బొడిగ శోభను టీఆర్ఎస్ మం డల నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గంగాధరలోని ఆమె నివాసంలో కలసి పుష్ప గుచ్ఛం అందించారు. వారి సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చే సి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనుకయ్య, సర్పంచులు చెక్కబండి భూంమ్‌రెడ్డి, కొప్పుల మల్లేశం, పెంచాల సరోజన. జంగన వ్వ, కొత్తకొండ లక్ష్మి, నాయకులు డబ్బు వెంకట్‌రెడ్డి, హైమద్ హుస్సేన్, మేడుదుల మల్లేశం, పెగ్గెర్ల శంకర్, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, బూర్గు నర్సయ్య, కుర్మ శ్రీనివాస్, మాంకాలి నగేశ్ ఉన్నారు.

బోయినపల్లి మండలంలో యువజన సంఘాలు, యూ త్‌క్లబ్‌లు వేడుకలు జరిపారు. ఎంపీపీ సత్తినేని మాధవ్రు, జ డ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు జిల్లా అధికారులను కలసి నూతన శుభాకాంక్షలు తెలిపారు.

తడిగొండ చర్చిలో..

తడగొండ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే బొడిగ శోభ హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతులను చర్చి నిర్వాహకులు ఘనంగా సన్మా నించారు.

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొడిగ గాలన్న, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనుకయ్య, స్థానిక సర్పంచ్ కనుకమ్మ, ఎంపీటీసీ భాగ్య, టీఆర్ఎస్ మండల నాయకులు వెంకట్ రెడ్డి, శంకర్, శ్రీనివాసరెడ్డి, సత్యం, తది తరులు ఉన్నారు.

డీఆర్వో శ్యామ్‌ప్రసాద్‌లాల్‌ను టీఆర్ఎస్ రాష్ట్ర నాయకు డు జోగినపల్లి రవీందర్‌రావు కలసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ లచ్చిరెడ్డి, మండల నాయకులు ఉన్నారు.

కోనరావుపేట: నిమ్మపల్లి, కొలనూర్, మామిడిపల్లి గ్రా మాలతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుక లు ఘనంగా నిర్వహించారు. నిమ్మపల్లిలో సర్పంచ్ నల్ల గోవర్ధన్ గ్రామ పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి గ్రామ స్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.



చందుర్తి : మల్యాలలో కేక్‌కట్ చేస్తున్న దప్పుల అశోక్



కోనరావుపేట : నిమ్మపల్లిలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ నల్ల గోవర్ధన్

ముమ్మరంగా స్తంభాల మరమ్మతు



భూమిపూజ చేస్తున్న అల్లాడి రమేశ్

- సెస్ డైరెక్టర్ అల్లాడి రమేశ్
- స్తంభాల ఏర్పాట్లకు భూమి పూజ

చందుర్తి : దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు సెస్ డైరెక్టర్ అల్లాడి రమేశ్ తెలిపారు. కట్టలింగంపేటలో సోమవారం మిడిల్ స్తంభాల నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పైసా ఖర్చు లేకుండా సెస్ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధ్ర లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ సీహెచ్ రాజేశ్వర్‌రావు, ఎనుగుల శ్రీనివాస్, పడిగెల శ్రీనివాస్, మిరుపల్ల కొమురయ్య, ఓదెల పర్శరాములు, మిరుపల్ల కుంటయ్య, ఇరుమళ్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వేములవాడ కల్చరల్ : వేములవాడ రాజన్న ఆలయంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ ప్రతాప రామకృష్ణ సోమవారం ఆలయ అద్దాల మండపంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్నగారి గణేశ్ ప్రత్యేక పూజల అనంతరం ఆవిష్కరించారు. ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, అశోక్‌రావ్ తదితరులు ఉన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా యోగా ప్రచార కర్త ఎలిగేటి కృష్ణ అన్నారు. సోమవారం మల్కపేటలో యోగా శిక్షణ తరగతులపై అవగాహన కల్పించారు. బోయినిపల్లి పాఠశాలలో మంగళవారం నుంచి యోగా శిబిరం నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మల్కపేటలో యోగా గురించి వివరిస్తున్న గురువు ఎలిగేటి కృష్ణ

మార్క్‌ఫెడ్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



బాపురెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అశోక్

చందుర్తి : మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ లోక బాపురెడ్డి జన్మదినం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఆయనను స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హరిచణ్‌రావు, చెర్లపల్లి అంజయ్య, నాగేశ్వర్‌రా వు, చీటి విద్యాసాగర్‌రావు, వుచ్చిడి రాజిరెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్ తదితరులు ఉన్నారు.

3 నుంచి శివదీక్షలు

వేములవాడ కల్చరల్ : వేములవాడ రాజన్న ఆలయంలో 3 నుంచి శివదీక్షలు ప్రారంభమవుతాయని గురుస్వామి వాసాలమర్రి గోపి ప్రకటనలో ఒక పేర్కొన్నారు. భక్తులు బుధవారం ఈ దీక్షలు ఆలయ కళాభవన్‌లో స్వీకరించాలని సూచించారు. అర్థమండల దీక్షలు తీసుకునే శివస్వాములు 22 వ తేదీ సోమవారం వసంతపంచమి రోజున దీక్షలు స్వీకరించాలని వారు కోరారు

గుట్టుగా గుట్కా దందా

■ మూడు పువ్వులు- ఆరు కాయల్లా గుట్కా వ్యాపారం
■ నిషేధం పేరుతో అధిక ధరలకు విక్రయాలు

వీర్నపల్లి: నిషేధిత గుట్కా విక్రయాలు మండలంలో జోరుగా సాగుతున్నది. గ్రామాల్లో కిరాణా షాపుల్లో యథేచ్ఛగా విక్రయాలు కొనసాగుతున్నాయి. పోలీసులు దాడులు చేస్తున్నా గుట్కా వ్యాపారానికి కళ్లెం పడుతలేదు. ప్రజారోగ్య సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలను నిషేధించింది. అయినప్పటికీ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి. పోలీసులు దాడులు చేసి, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నా.. వ్యాపారుల్లో మార్పు రావడం లేదు..



మండలంలో విక్రయిస్తున్న నిషేధిత గుట్కా ప్యాకెట్లు

■ అధిక ధరలకు విక్రయాలు

కిరాణా షాపుల్లో ప్రస్తుతం లభిస్తున్న కొన్ని కంపెనీల గుట్కాలకు ఉన్న డిమాండ్ మేరకు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. సాధారణంగా ₹2 ఉండే ఓ గుట్కా ప్యాకెట్ ₹5కి, అలాగే ₹5 ఉండేది ₹15 నుంచి ₹25 వరకు విక్రయిస్తున్నారు. గుట్కాలు అధిక ధరలకు విక్రయించడంతో ప్రజలు ఓ వైపు ఆర్థికంగా, మరో వైపు ఆరోగ్యంగా నష్టపోతున్నారు.

■ వ్యాపారులపై నామమాత్రపు కేసులు

మండల కేంద్రంలో ఆయా షాపుల్లో పోలీసులు దాడులు చేసి, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకున్నా దాఖలాలు లేవు. నామమాత్రపు కేసులు నమోదు చేస్తూ, చిన్నపాటి జరిమానా విధిస్తూ వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు నిఘా తీవ్రతరం చేస్తే, గుట్కా దందాను నివారించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

■ మార్కెట్‌లో నకిలీ గుట్కాలు..?

కొన్ని కంపెనీల గుట్కాల తయారీ నిలిపివేయడంతో అదే కంపెనీ పేరుతో కొన్నిచోట్ల నకిలీ గుట్కా ప్యాకెట్ల విక్రయాలు సాగుతున్నాయి. గుట్కాల విక్రయాలపై నిషేధం ఉండడంతో ప్రజలు నకిలీవి కొనుగోలు చేస్తున్నారు. అలాగే సదురు వ్యాపారి చెప్పిన ధరకే ప్రజలు గుట్కాలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది.

■ తనిఖీలు నిర్వహిస్తున్నాం



గుట్కా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాం. గతం లో పలుమార్లు తని ఖీలు నిర్వహించి, కేసులు నమోదు చేశాం. నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చర్య లు తప్పవు.

- నరేశ్‌కుమార్, ఎస్‌ఐ

---

280 మంది

మందుబాబుల పట్టివేత

కరీంనగర్ క్రైం: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో 280 మంది పట్టుబడ్డారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నారు. 244 ద్విచక్ర వాహనాలు, ఏడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో 67 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన 27 మంది మైనర్ బాలురకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

లేక్ పోలీసుల అదుపులో మరో 12 మంది

మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న 12 మంది మందు బాబులను పట్టుకున్నామని లేక్ పోలీసుస్టేషన్ ఎస్‌ఐ రవి తెలిపారు. మంచిర్యాలకు చెందిన అసీఫ్, అలీంషేక్, సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన బి శ్రీను, సాయికుమార కల్యాన్, కోనరావుపేటకు చెందిన కె శ్రీకాంత్, సప్తగిరి కాలనీకి చెందిన కిరణ్, రాంనగర్‌కు చెందిన యం. వంశీ, టంగుటూరుకు చెందిన కె రాంబాబు, హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన నాగార్జున, ప్రసాద్ పట్టుబడ్డారు. వీరిపై వన్, టూటౌన్‌లో కేసులు నమోదు చేశారు.

ట్యాబ్‌లతో 'కల్తీ'లకు కళ్లెం

■ ఎప్పటికప్పుడు నేరస్థితి నివేదిక ■ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్

ఎల్లారెడ్డిపేట: గుడుంబా తయారీ, రవాణా, అమ్మకందారులపై, కల్తీ మద్యం విక్రయదారులపై కఠినంగా వ్యవహరించడానికే డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అకున్ సబర్వాల్ ఎక్సైజ్ అధికారులకు ట్యాబ్‌లు (పోర్టబుల్‌పీసీ)అందించినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ట్యాబ్‌లను చూపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 138 ఎక్సైజ్ స్టేషన్లకు, 34 మంది సూపరింటెండెంట్లకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ తన రహస్యనిధి ద్వారా ట్యాబ్‌లను కొనుగోలుచేసి అందించినట్లు తెలిపారు. వీటి ద్వారా రోజువారి నేర స్థితి గతుల నివేదికలు అందించాలని తెలిపారు. ఏక కాలంలో సమాచార మార్పిడి, వీడియో కాన్ఫరెన్స్ జరపడానికి, పనిలో వేగత్వం, కఠినత్వం కోసం ట్యాబ్‌లు అందజేశారన్నారు. ఎక్సైజ్ ఎస్‌ఐ స్వప్న, సిబ్బంది రవీందర్, స్రవంతి తదితనేలే పాల్గొన్నారు.



ట్యాబ్‌ను చూపుతున్న సీఐ చంద్రశేఖర్

గుండెపోటుతో వీఆర్ఏ మృతి

■ ఇస్సాదారు కారణంగానేనని కుటుంబ సభ్యుల ఆరోపణ
■ మృతదేహంతో ఆందోళన

గంభీరావుపేట: మండలంలోని సముద్రలింగాపూర్‌కు చెందిన గ్రామ సేవకుడు గుంటం దేవయ్య(40) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామ సేవకుల ఇస్సాదారుల వంతులో భాగంగా దేవయ్య జూన్ నుంచి గ్రామంలో వీఆర్ఏగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే తనకు రావాల్సిన ఆరు నెలల నుండి జీతం డబ్బులు పట్టాదారు శ్రీనివాస్‌కు వెళ్తున్నాయనీ, దీంతో ఆందోళన చెంది గత కొద్ది రోజుల నుంచి ఆరోగ్యం క్షీణించి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడని బంధువులు తెలిపారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ దేవయ్య మృతదేహాన్ని పట్టాదారు శ్రీనివాస్ ఇంటి ముందు వేసి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.


పట్టాదారు ఇంటి ఎదుట మృత దేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

విద్యార్థులకు 'నూతన' కానుక

- హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, పరుపులు
- మంత్రి కేటీఆర్ ఇలాకాలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం
- ప్రారంభించిన కలెక్టర్ కృష్ణభాస్కర్


విద్యార్థులకు పరుపు, దుప్పట్లు అందజేస్తున్న కలెక్టర్, డీఆర్వో

సిరిసిల్ల, నమస్తే తెలంగాణ: జిల్లా వసతి గృహ విద్యార్థులకు కలెక్టర్ కృష్ణ భాస్కర్ నూతన సంవత్సర కానుక అందించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా యంత్రాంగం నిధులు వెచ్చించి హాస్టల్ విద్యార్థులకు పరుపు, ఉన్ని బ్లాంకెట్లు, దిండ్లు కొనుగోలు చేశారు. మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కలెక్టర్ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరం తొలి రోజు సోమవారం హాస్టల్ విద్యార్థులకు వాటిని అందజేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఒక దుప్పటి, బెడ్‌షీట్ ఇస్తుండగా, తీవ్రమైన చలికి పిల్లలు పడుతున్న ఇబ్బందులను చూసి వారికి సరిపడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఉత్తమ స్థానాల్లో ఉన్న వారందరూ కూడా హాస్టళ్లలో చదువుకుని ఎదిగిన వారేనని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిన వారి కంటే కూడా సంక్షేమ హాస్టళ్లలో చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రవీణ్యం పొందుతారన్నారు. సామాజిక, సబ్జెక్టు పరంగా అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని కష్టపడి చదువాలన్నారు. పూర్వం తాము చదువుకునే రోజుల్లో ఎలాంటి వసతులు లేవని, ఇప్పుడు ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నాయన్నారు. గడిచిన రెండేళ్లలో వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పారన్నారు. సౌకర్యాలు మెరుగ్గా ఉంటే విద్యార్థులు ఉన్నతంగా ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీఆర్వో శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్ మోహినోద్దిన్, తహసీల్దార్ రాజు, వార్డెన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జయహో.. కొలనూర్

- గ్రామంలో నిత్య జనగణమన ఆలాపన
- నూతన సంవత్సరం రోజున శ్రీకారం
- ప్రారంభించిన కలెక్టర్ కృష్ణభాస్కర్


జాతీయజెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

కోనరావుపేట: నూతన సంవత్సరం రోజున మండలంలోని కొలనూర్ గ్రామ ప్రజలు సరికొత్త సంప్రదాయానికి నాంది పలికారు. స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగధనులను నిత్యం స్మరించుకునేలా, జాతీయత భావం పెంపొందించేలా నిత్యం జనగణమనకు గ్రామ ప్రజలు శ్రీకారం చుట్టారు. సోమవారం కొలనూర్ గ్రామంలో ఈ కార్యక్రమ ప్రారంభానికి కలెక్టర్ కృష్ణభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి నిత్య జనగనమణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ కృష్ణ భాస్కర్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జిల్లాలోనే తొలిసారిగా కొలనూర్ గ్రామంలో నిత్య జనగణమనకు శ్రీకారం చుట్టడం అభినందనయమన్నారు. దేశం నాకేమిచ్చింది అనే కంటే.. దేశం కోసం నేనేం చేశాను అనే భావనతో ప్రజలు ముందుకెళితే దేశం సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. అలాంటి స్ఫూర్తి ఈ కార్యక్రమం ద్వారా అలవడుతుందన్నారు. మంచి కార్యక్రమాలకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కొలనూర్‌లో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ రషిద్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దశలవారీగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టే ఆలోచన రావడమే గొప్ప విషయమన్నారు. అలాంటిది ప్రజలందరి భాగస్వామ్యంతో ఆచరణలోకి తీసుకురావడం హర్షనీయమన్నారు. జిల్లాలో చాలా గ్రామాలు తిరిగానని పురుషులు ముందు వరుసలో స్త్రీలు చివరి వరుసలో కూర్చోవడం చూశానన్నారు. కానీ ఇక్కడ మాత్రం కొలనూర్ ప్రజలు మహిళలు ముందు వరుసలో ఉంచి తమ సంస్కారం ఎంత గొప్పదో తెలియ జేశారన్నారు. జిల్లా పౌర సంబంధం అధికారి మామిండ్ల దశరథం మాట్లాడుతూ నిత్య జనగనమణ వల్ల జాతీయ గీతాలాపన ప్రతిరోజూ ఉదయం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ రషీద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేసుకోవడం భవిష్యత్ తరాలకు తెలియజేయటం మనందరి కర్తవ్యం అన్నారు. అనంతరం కలెక్టర్, అధికారులు ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి పూల మొక్కలను అందజేశారు.

కలెక్టర్‌కు ఘనస్వాగతం

నిత్య జనగణమన కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు కొలనూర్‌వాసులు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ రషీద్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, ప్రజలు వరుసగా నిలబడి డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు.

వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

కొలనూర్ గ్రామంలో జలగం తిరుపతిరావు స్వచ్ఛంద సంస్థ దుప్పట్లను అందజేయగా కలెక్టర్ కృష్ణభాస్కర్ వికలాంగులకు అందించారు. సంస్థ 45మంది వికలాంగులకు దుప్పట్లను సర్పంచ్ రషీద్‌తో కలిసి అందజేశారు.

ఘనంగా 'నూతన' వేడుకలు

కొలనూర్‌లో నూతన సంవత్సర వేడుకలను కలెక్టర్ కృష్ణభాస్కర్ గ్రామ ప్రజలతో నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి స్వీట్‌ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఎంపీపీ సంకినేని లక్ష్మి, సర్పంచ్‌లు రషీద్, తిరుపతి, అగ్రహారం ఆలయ ట్రస్టు మెంబర్ సతీష్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు


వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్


క్యూలైన్లో దర్శనంకోసం నిలబడ్డ భక్తులు


గండదీపంలో నూనెపోస్తున్న భక్తులు


ధర్మగుండంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

రాజన్న ఆలయానికి 'నూతన' శోభ

- కొత్త సంవత్సరం సందర్భంగా పెరిగిన రద్దీ
- స్వామివారిని దర్శించుకున్న పది వేల మంది భక్తులు
- రూ.8 లక్షల ఆదాయం

వేములవాడ కల్చరల్ : నూతన సంవత్సరం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులతో ఆలయానికి 'నూతన' శోభ వచ్చింది. వేకువజామున నుంచే భక్తులు రాజన్న దర్శనానికి బారులు తీరారు. స్వామివారికి ప్రీతి మొక్కైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయం ముందు భాగంలోని కల్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులు గర్భగుడిలో నిర్వహించుకునే ఆర్జిత సేవలను అధికారులు రద్దుచేశారు. రాజన్న దర్శానానికి దాదాపు 2 గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో దూస రాజేశ్వర్, ఏఈవో రాగంపేట దేవేందర్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్స్‌పెక్టర్ గుండి మూర్తిలు ఎప్పటికప్పుడు అన్ని ఏర్పాట్లు చేశారు. దాదాపు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, సుమారు రూ.8 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ అనుబంధ దేవాలయాలు భీమేశ్వరస్వామి, బద్దిపోచమ్మ, నగరేశ్వరాలయాల వద్ద కూడా భక్తుల రద్దీ కనిపించింది.